# రమ్యభారతి

సాహిత్య త్రైమాస పత్రిక

ఫిబ్రవరి - ఏప్రిల్ 2020 వెల: రూ.10/-

## కరోనాపై ప్రముఖ కవుల కవితా యుద్ధం











## మీతో ఓ నిమిషం...

# 'కరోనా'కు ముందు.. తర్వాత...!



'ప్రపంచ మానవులారా! ఏకం కండి' అనే నినాదం పాత మాట! ప్రపంచ మానవులారా! ఏకంకాకండి అనేది నేటి సూక్తి'... దీనికి కారణం? నేడు ప్రపంచాన్ని కబళించి వణికిస్తున్న కరోనా వ్యాధి... ఉన్నోడు లేనోడు, వాడు వీడు...అంటూ తేడా లేదు. ప్రపంచ మానవులందర్నీ పీడిస్తూ మరణానికి చేరువ చేస్తోంది కరుడు గట్టిన కరోనా... గతంలో ప్రకృతి వైపరీత్యాలను చూసాం. రెండు ప్రపంచ యుద్ధాల నష్టాల్ని చవి చూసాం. కానీ, ఓ ప్రాంతమో, రాష్ట్రమో, దేశమో అనే తారతమ్యం లేకుండా ప్రపంచ మానవజాతి మొత్తాన్ని 'కోవిడ్-19' అనే విషపు పంజాలో చిక్కుకొని విలవిల లాడుతున్న దుస్థితిని చూస్తుంటే.. ఏదో బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పిన వాక్యాల్లో తప్పించి... అసలు ఇటువంటి ప్రపంచానికి పట్టే దుస్థితిని మనం కళ్ళారా చూస్తామని కలలో కూడా ఊహించి వుండి వుండం.. కాని ఇప్పుడది కళ్ళారా చూస్తుంటే... విలవిలలాడుతూ చూస్తూ ఉండడం తప్పించి ఏమీ చెయ్యలేని చేతకాని వాళ్ళలాగా ఇళ్ళల్లో బంధీలుగా కూర్చుండిపోతున్నాం. అయితే ప్రపంచ దేశాలలో కరోనా దుస్థితిని ఎప్పటికప్పుడు అబ్జర్వ్ చేస్తున్న భారత ప్రభుత్వం మాత్రం ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల... జనాభాలో అధిక సంఖ్యగల భారత్ ఇతరదేశాల కరోనా మరణాలకంటే తక్కువ సంఖ్యలో ఉండడం కొంతవరకు ఊరటనిస్తోంది. అయితే దీనికి (పార్టీల కతీతంగా) కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న విధి విధానాలకు ప్రజలు ఎప్పటికప్పుడు సహకరించడం వల్ల కరోనా వ్యాప్తికి కొంతవరకు కట్టడి చెయ్యగలుగుతున్నాం. గతంలో మన దేశం కలరా, ప్లేగు, డెంగ్యు వ్యాధులతోపాటు ఎయిడ్స్ వంటి భయంకర జబ్బులనుండి ఎంతో సునాయాసంగా బయటపడింది. అలాగే భవిష్యత్‌లో కూడా

❋ ఆన్‌లైన్‌లో 'రమ్యభారతి' కావాల్సినవారు www.kinige.com ద్వారా చదువవచ్చు.

చిన్న కథ

# నాన్న మాట- సద్ది మూట

- నెల్లుట్ల శ్రీనివాసులు 9840020195



**ఆ** రోజు ఆదివారం.

"రారా నాన్నా! భోజనం చేద్దువుగాని" అని అమ్మ ఆప్యాయంగా పిలుస్తోంది. ఏడవ తరగతి చదువుతూ ఏడుస్తూ అలిగి కూర్చున్న వేణును.

"నాకు మీరు మొబైల్ ఫోన్ కొనిచ్చే వరకు నేను ఏమీ తినను. నా స్నేహితులందరి దగ్గర ఉంది తెలుసా! నాకే లేకపోవడము నాకు ఎంతో చిన్నతనంగా ఉంది. అందరూ ఎంచక్కా వాళ్ళ వాళ్ళ ఫోన్లలో ఎస్ఎమ్ఎస్‌లు, వాట్సాఫ్ పంపించుకుంటారు" అన్నాడు మారాం చేస్తూ వేణు.

"నువ్వు తినకుండా ఏడుస్తూ కూర్చో ఫరవాలేదు. ఏమి కాదు. కాని నువ్వు కాలేజీలో చేరేవరకు నీకు మొబైల్ కొనివ్వను కాక కొనివ్వను. దానివల్ల వచ్చే నష్టాలు నీకన్నీ వివరంగా చెప్పినా, మొండిపట్టు పడుతున్నావు" అని కోపంగా అంటూ వేణు నాన్న బయటికి వెళ్ళిపోయాడు.

వేణుకు తండ్రిమీద ఎంతో కోపం వచ్చింది. చివరకు తల్లి నచ్చచెప్పి వేణు కోపాన్ని తగ్గించింది.

తెల్లవారి వేణుకు తరగతిలో త్రైమాసిక పరీక్షా ఫలితాలు తెలిసాయి. చాలామందికి ఆంగ్లంలో తక్కువ మార్కులు వచ్చాయి. కాని వేణు మాత్రం ఎక్కువ మార్కులతో క్లాసులో ఫస్ట్ వచ్చాడు.

టీచర్ సమీక్షిస్తూ వేణును మెచ్చుకొని- "ఎక్కువమందికి తక్కువ మార్కులు రావటానికి కారణం ఏంటో తెలుసా? వినండి... మీలో చాలామంది మొబైల్ ఫోన్లలో మెస్సేజిలకు అలవాటుపడి, అసలు ఇంగ్లీష్ మరిచి, you కు బదులు u అని, and కు బదులు n అని, thank you స్థానంలో tq అని ఇలా ఎన్నో తప్పులు రాసారు. అందుకే మార్కులు తక్కువ వచ్చాయి. ఇకనుండి అయినా మీరు బుద్ధి తెచ్చుకొని మొబైల్ వాడకాన్ని మాని, మీ భాషను చక్కదిద్దుకోండి" అని గట్టిగా మందలించింది.

వేణు సంతోషంగా ఇంటికి వెళ్ళి తండ్రిని గట్టిగా కౌగిలించుకొని "సారీ,, థాంక్యూ" రెండూ ఒకేసారి చెప్పాడు.

**చిన్న కథ**

# చరవాణి

- రాయవరపు సరస్వతి 7989665525



"కోమలీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడో చూడమ్మా!" అంది వంటగదిలో ఉన్న సునంద గట్టిగా కేకపెడుతూ.

''నేను వాడి చేతిలోని ఫోన్ లాక్కున్నానని ఏడుస్తున్నాడమ్మా" అంది ఆరేళ్ళ కోమలి అంతే గట్టిగా తల్లికి వినబడేలా.

''నా వ నంతా అయ్యేవరకు ఏడవకుండా ఉంటాడని ఫోనిచ్చి వచ్చాను. నువ్వెందుకు లాక్కున్నావు?" అంటూ వచ్చిన సునంద కూతురి చేతిలో ఫోన్ లాక్కొని మళ్ళీ కొడుకు చేతికిచ్చింది.

"అవును.. నీకు వాడంటేనే ఇష్టం. ఎప్పుడూ వాడికే ఇస్తావు. నేను మాత్రం గేమ్స్ ఆడుకోనా?" అంది బుంగమూతి పెట్టిన కోమలి.

"నీకు ఫీవరని కదా స్కూల్ మాని ఇంట్లో ఉండిపోయింది. నీకు సెల్‌ఫోన్‌తో ఏం పని?" అంది సునంద.

అప్పుడే ఆఫీసు నుంచి రానే వచ్చాడు సిద్ధార్థ. "పిల్లలికి సెల్ ఇవ్వొద్దంటే ఎందుకిస్తున్నావు?" భార్యను కసిరాడు సిద్ధార్థ కొడుకు చేతిలోనున్న ఫోన్ లాక్కుంటూ.

"వంట గదిలో పనవ్వలేదని నానీకి ఇచ్చి వెళ్ళానండి. ఇంతలో ఇది లాక్కుంది. అందుకే వాడి ఏడుపు"

''అయితే పిల్లలకి ఫోన్ ఇవ్వడం మానలేదన్నమాట... నీకెన్నిసార్లు చెప్పినా అర్థం కావటం లేదు" భార్యమీద కళ్ళెర్ర జేసాడు సిద్ధార్థ.

"నేనివ్వకపోయినా వాడు లాక్కుంటాడు మీ సుపుత్రుడు. ఏడాది వయస్సు వాడైనా గేమ్స్ ఆడుకుంటాడు. మ్యూజిక్ పెట్టుకుంటాడు. మనకంటే చరవాణి ఆపరేటింగ్ వాడికే బాగా వచ్చు. అది చేతిలో వుంటేనే అన్నం తింటాడు. అందులో మ్యూజిక్ వింటూనే నిద్ర పోతాడు. అంత తెలివైన వాడు నా కొడుకు" అంది గర్వంగా కొడుకును ముద్దాడిని సునంద.

"వాడి తెలివితేటల్ని ఈ విధంగానేనా అభివృద్ధి పర్చేది?.. అసలు పిల్లలకు సెల్‌ఫోన్ వాడకమే మంచిది కాదు. పిల్లలకే కాదు,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ramyabharati+February+to+April+2020**

* * *